---

తింటానికు్కాడు చాలదే జాంగిరీ ఉంటాని కిల్లు చాలదే బస్తీకి పోదాం పైసా తెద్దామే రావేనా రంగసానీ

టౌను పక్కకెళ్లొద్దురా డింగరీ డాంబికాలు పోవొద్దురా టౌను పక్కెళ్ళేవు డొసైపోతావురా రబ్బీ బంగారు సామి

రెక్కలన్నీ ఇరుసుకుంట రిక్షాలు లాక్కుంట ||2|| చిల్లరంత జేర్చుకుంట సినిమాలు చూసుకుంట

షికార్లు కొడదామే పిల్లా జలసా చేద్దామే బస్తీకి పోదాం పైసా తెద్దామే రావేనా రంగసానీ

కూలి దొరకదూ నాలిదొరకదూ గొంతు తడుపుకొన నీరు దొరకదూ ||2||

రేయింబగలూ రిక్షా లాగిన అద్దెకు పోనూ అణా మిగలదు

గడప గడపకు కడుపు బట్టుకుని ఆకలాకలని అంగలార్చితే

గేటు బిగించీ కొట్టొస్తారుకుక్కలనే ఉసి కొల్పిస్తారు || టౌను పక్కకెళ్లొద్దురా ||

ఫ్యాక్టరీలలో పని సులువంట గంటయిపోతే ఇంట్లో ఉంట

వారం వారం బట్వాడంటఒరే అరే అన వీల్లేదంట

కాఫీ తోటే గడపొచ్చంట కబుర్లు చెప్పకు బ్రతకొచ్చంట

చూడ చిత్రమంట పిల్లా చోద్యమౌతదంట బస్తీకి పోదాం పైసా తెద్దామే రావేనా రంగసానీ

పిప్పయి పోయే పిచ్చి ఖర్చులు పోకిరి మూకల సావాసాలు ||2||

చీట్ల పేకలు సిగసిగ పట్లు తాగుడు వాగుడు తన్నులాటలు

ఇంటి చుట్టునా ఈగలు దోమలు ఇరుకు సందులు మురుగు వాసనలు

అంటురోగములు తగిలి చచ్చినా అవతల కీడ్చే దిక్కే ఉండదు || టౌను పక్కకెళ్లొద్దురా ||

ఏలికేస్తేను కాలికేస్తావు ఎనక్కు రమ్మని గోల జేస్తావు ॥2॥

ఏ దారంటే గోదారంటవు ఇరుకున బెట్టి కొరుక్కుతింటవు

దిక్కు దోచనీయవే పిల్లా తికమక జేసేవే బస్తీకి నే బోను నీతో ఉంటానే రాణీ నా రంగసానీ



Contributed By: Narayana Swamy

---

గొడ్డూ గోదా మేపుకుందాం కోళ్ళూ మేకలు పెంచుకుందాం

కూరా నారా జరుపుకుందాం పాలూ పెరుగు అమ్ముకుందాం

పిల్లా జెల్లను సూచుకుందాం కలో గంజియో తాగి పడుందాం ఇద్దరు

టౌను పకక్కెళ్ళద్దండోయ్ బాబూ డాంబికాలు పోవద్దండోయ్ టౌను పకకెళ్ళేరు డౌనైపోతారు

తానే తందాన తాన తందాన తందాన తాన

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy